



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 120 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 5 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :120 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 5 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## మా పునాది వల్లే ఈ మైలురాయి

### భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమాన ల్యాండింగ్‌పై స్పందించిన జగన్
- ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య
- మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి
- వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు.

వివరాలు 2లో..

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే
# పనులు ప్రారంభించాం

- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం
- వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు



పెన్ పవర్ డెస్క్:భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుం దని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన.. చర్చలతోనే పరిష్కారమని సూచన



- వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం
- నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు
- తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం
- వెనిజులా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం
- చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు

వివరాలు 2లో..

## ఏఐ 'గ్రోక్'పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు



- 'గ్రోక్' ఏఐతో అశ్లీల కంటెంట్ వ్యాప్తిపై కేంద్రం సీరియస్
- ఎలాన్ మస్క్ 'ఎక్స్' యాజమాన్యానికి 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- చట్టవిరుద్ధ కంటెంట్‌ను తొలగిస్తున్నామని స్పష్టం చేసిన ఎక్స్
- నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామన్న యాజమాన్యం

వివరాలు 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం... మంత్రి నారా లోకేశ్ స్పందన




- భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్
- ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు
- రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ
- 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్
- వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు

వివరాలు 2లో..

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం... కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

- రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన 15 ఏళ్ల బాలుడి అవయవదానం
- ఐదుగురికి ప్రాణం పోసిన బాలుడి కుటుంబానికి సీఎం చంద్రబాబు ప్రశంస
- వారి నిర్ణయం ఎంతో ఆదర్శనీయమన్న ముఖ్యమంత్రి
- గుండె మార్పిడి చేసిన తిరుపతి పద్మావతి ఆసుపత్రి వైద్యులకు అభినందనలు

వివరాలు 2లో..





## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం


- విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్
- విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- 96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు
- జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఇవాళ ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు.అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ

వివరాలు 2లో..


## పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం... సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

- పోలవరం విస్తరణపై ఏపీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ
- గోదావరి జలాల్లో తమ వాటా కోసం న్యాయపోరాటానికి సిద్ధం
- ముంబైలో సీనియర్ న్యాయవాదితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ భేటీ
- అక్రమ విస్తరణ పనులు ఆపాలని పిటిషన్‌లో విజ్ఞప్తి
- ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు నిలిపేయాలని కోరిన తెలంగాణ



వివరాలు 2లో..

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా



- రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం
- కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్‌ఎల్‌ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం

వివరాలు 2లో..

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
- క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ
- భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# స్టాలిన్...విజయ్..మధ్యలో కాంగ్రెస్

తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా ఉండబోతోందా అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తే అదే అనిపిస్తోంది అంటున్నారు. ఈ ఏడాది మే నెలలో తమిళనాడు శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రెండోసారి గెలిచి తన అధికారాన్ని నిలబెట్టుకోవాలని డీఎంకే చూస్తోంది. ఇక డీఎంకే కూటమిలో కాంగ్రెస్ వామపక్షాలు ఇతర చిన్న పార్టీలు ఉన్నాయి. 2021 ఎన్నికల్లో ఈ పార్టీలు అన్నీ కలసి అత్యధిక సీట్లను గెలుచుకున్నాయి. ఈసారి కూడా అదే మ్యాజిక్ ని రిపీట్ చేయాలని డీఎంకే అధినేత ముఖ్యమంత్రి స్టాలిన్ భావిస్తున్నారు. అయితే అయిదేళ్ల పాటు అధికారంలో ఉండడంతో యాంటీ ఇంకెంబెన్సీ అన్నది ఉండబోతోంది. దాంతో పాటుగా కొత్తగా సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం టీవీకే పార్టీ కూడా దూసుకుని వస్తోంది. ఇక బీజేపీ అన్నాడీఎంకే కూడా ఒక స్ట్రాంగ్ ఫోర్స్ గా ఉంది. ఈ నేపథ్యంలో ఓట్ల చీలిక వల్ల ఎవరికి లాభం అన్నది కూడా తెలియడం లేదు అని విశ్లేషణలు ఉన్నాయి.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా :**

తమిళనాడులో స్టార్ హీరోగా ఎంతో పాపులారిటీ కలిగిన విజయ్ టీవీకే పార్తీ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా ఈసారి ఎన్నికల్లో ఉండబోతోంది అని అంటున్నారు. విజయ్ పార్టీతో చెలిమి కోసం బీజేపీ అన్నా డీఎంకే చేయని ప్రయత్నాలు లేవు, గత ఏడాది అక్టోబర్ లో విజయ్ సభలో 40 మందికి పైగా జనాలు చనిపోవడంతో ఆ ఘటన మీద విజయ్ పార్టీ ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయంలో బీజేపీ అన్నా డీఎంకే మద్దతుగా నిలిచాయి. అయితే టీవీకే అయితే మొదటి నుంచి బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉంటోంది. ద్రవిడ భావజాలంతోనే ఆ పార్టీ ముందుకుస్ సాగుతోంది. పైగా తమిళనాడులో ద్రవిడ భావజాలం బలంగా లేదని దానిని కొనసాగించే విషయంలో డీఎంకే అన్నా డీఎంకే రెండూ ఫెయిల్ అయ్యాయన్నది టీవీకే ప్రధాన విమర్శగా ఉంది. దాంతో బీజెపేఎ అన్నా డీఎంకే కూటమి వైపు టీవీకే చేరేది ఉండదని ఆంతా అనుకుంటున్నారు.

**అనూహ్యంగా కాంగ్రెస్ :**

అయితే ఇపుడు మరో కొత్త విషయం చర్చకు వస్తోంది. అదేంటి అంటే టీవీకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటుందని. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ఉంది. తమిళనాడులో డీఎంకే తో కాంగ్రెస్ ఉంది. మరి విజయ్ పార్టీ టీవీకేకి దీనిలో ఎక్కడ చోటు అన్న ప్రశ్న అయితే ఉండనే ఉంది. కానీ రాజకీయాల్లో కాదేదీ అనర్హం అన్నట్లుగా ఇపుడు టీవీకే పార్టీ ఆలోచనలు ఉన్నాయని అంటున్నారు. ఒంటరిగా పోటీ చేస్తే అధికారంలోకి రావడం కష్టమన్న ఆలోచన కూడా ఆ పార్టీకి ఉంది. దాంతో జాతీయ స్థాయిలో విపక్షంలో పెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్ తో చేతులు కలిపితే ఎలా ఉంటుంది అన్నదే టీవీకే ప్రస్తుతం సాగుతున్న చర్చగా చెబుతున్నారు.

**కీలక వ్యాఖ్యలతో :**

ఇక టీవీకే జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్న గెరాల్డ్ తాజాగా చేసిన కీలక వ్యాఖ్యలే దీనిని సంకేతం అని అంటున్నారు. ఆయన టీవీకే కాంగ్రెస్ సహజ మిత్రులు అన్నట్లుగా వ్యాఖ్యానించారు. రెండు పార్టీలూ లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని కూడా ఆయన చెబుతూనే మతతత్వానికి తాము వ్యతిరేకమని బీజేపీకి పరోక్షంగా దూరం అన్నట్లుగా చెప్పేశారు. అంతే కాకుండా తమ నాయకుడు విజయ్ అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులు అని కూడా గెరాల్డ్ చెప్పడం విశేషం.

**డీఎంకే సంగతేంటి :**

అయితే విజయ్ పార్టీ టీవీకే కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని పనిచేయడానికి తమకు అభ్యంతరం లేదన్నట్లుగా గట్టి సంకేతాలు పంపించారు. అదే సమయంలో స్థానిక కాంగ్రెస్ నేతలతో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించుకోవాలని ఆయన అంటున్నారు. అంటే తమిళనాడులోని కాంగ్రెస్ నేతలు అయితే డీఎంకేతో ఉంటున్నారు. పొత్తు వారితోనే అని కూడా చెబుతున్నారు. అందుకే జాతీయ నాయకత్వం మీదనే భారం వేస్తూ బంతిని ఆ వైపుగా గెరాల్డ్ నెట్టారు అని అంటున్నారు. బీజేపీ అన్నా డీఎంకే పార్టీల మధ్య పొత్తు ఉంది. బీజేపీకి జాతీయ స్థాయిలో అధికార బలం ఉంది, అన్నా డీఎంకే కి లోకల్ గా పట్టుంది. క్యాడర్ బేస్ ఉంది. దాంతో పాటుగా సహజంగా అధికార పార్టీ వ్యతిరేకత వారికే మళ్ళుతుంది. విజయ్ టీవీకే ఒంటరిగా పోటీ చేస్తే బీజేపీ అన్నా డీఎంకే కి లబ్ది కలుగుతుందని డీఎంకే వ్యతిరేక ఓట్ల కంటే బీజెపీ వ్యతిరేక ఓట్లనే టీవీకే చీలుస్తుంది అన్న విశ్లేషణ ఉంది. దాంతోనే కాంగ్రెస్ తో పొత్తుకు టీవీక ఆసక్తి చూపుతోంది అని అంటున్నారు. చూడాలి మరి కాంగ్రెస్ ఆలోచన ఏమిటో. అటు స్టాలిన్ బలమైన మిత్రుడిగా ఉన్నారు, ఆయనను కాదని కాంగ్రెస్ విజయ్ పార్టీ టీవీకే వైపు వస్తుందా అన్నదే పెద్ద ప్రశ్న.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం... మంత్రి నారా లోకేశ్ స్పందన

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు.విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో,

ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు.ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014–19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు.

సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4–5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం... సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

గోదావరి నదీ జలాల్లో తమకు దక్కాల్సిన వాటా విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులను తాము అంగీకరించలేది లేదంటూ, సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయ నిపుణులతో సమావేశమయ్యారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం–నల్లమల సాగర్ ప్రాజెక్టును వ్యతిరేకించేందుకు న్యాయపరమైన చర్యలను తెలంగాణ ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో భేటీ అయ్యారు. కోర్టులో రాష్ట్రం తరఫున సమర్థవంతమైన,

బలమైన వాదనలు వినిపించాలని వారు న్యాయ నిపుణులను కోరారు. అవసరమైన అన్ని పత్రాలు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం కార్యాలయం అప్రమత్తం చేసింది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా పోలవరం ప్రాజెక్టును బనకచర్ల లేదా నల్లమల సాగర్‌తో అనుసంధానించే విస్తరణ పనులను ఏపీ ప్రభుత్వం చేపడుతోందని పిటిషన్‌లో ఆరోపించింది. ఈ పనులను తక్షణమే ఆపాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని కోరింది. ఆమోదించిన అసలు డిజైన్ ప్రకారమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగాలని స్పష్టం చేసింది.తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నల్లమల సాగర్ ప్రాజెక్టు నివేదికలను

పరిశీలించడాన్ని కూడా పిటిషన్‌లో తప్పుబట్టింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేస్తోందని, ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, ఆర్థిక సహాయం నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ పిటిషన్ త్వరలో సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం... కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసి, ఐదుగురికి ప్రాణం పోసిన కర్నూలు జిల్లాకు చెందిన కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆదర్శనీయమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన 15 ఏళ్ల బాలుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యాడు. ఈ విషాద సమయంలోనూ ఆ బాలుడి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకొచ్చి అవయవదానానికి అంగీకరించారు. వారి నిర్ణయం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఐదుగురికి కొత్త జీవితం లభించింది. ఈ గొప్ప త్యాగం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ కుటుంబాన్ని ప్రశంసలతో ముంచెత్తారు.ఇదే సమయంలో, తిరుపతిలోని శ్రీ పద్మావతి హృదయాలయ వైద్యులను కూడా సీఎం అభినందించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసినందుకు వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు.వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి.

సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## ఏఐ 'గ్రోక్'పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్)కు భారత ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎక్స్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) టూల్ 'గ్రోక్' ద్వారా అశ్లీల, అసభ్యకర కంటెంట్ సృష్టి, వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించింది. దీనిపై 72 గంటల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'గ్రోక్' లేదా ఎక్స్‌ఏఐ (IAI)కి చెందిన ఇతర సర్వీసులను దుర్వినియోగం చేసి అశ్లీల, నగ్న, అసభ్యకరమైన కంటెంట్‌ను హోస్ట్ చేయడం, ప్రచురించడం, షేర్ చేయడం వంటివి జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ నోటీసులో పేర్కొంది.కేంద్రం ఆదేశాలపై ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్ కార్ప్' ఆదివారం స్పందించింది. తమ ప్లాట్‌ఫామ్‌పై చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు, ముఖ్యంగా చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (జుూావీ)కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటూనే ఉన్నామని తెలిపింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని 'ఎక్స్ సేఫ్టీ' విభాగం వెల్లడించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కోసం 'గ్రోక్'ను వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని

మస్క్ చేసిన పోస్టుకు 'ఎక్స్ సేఫ్టీ' బదులిచ్చింది.

నిబంధనలు పాటించని పక్షంలో ఐటీ చట్టం,బీఎన్ఎస్, ఇతర చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్రం హెచ్చరించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కాకుండా 'గ్రోక్' సాంకేతిక, పాలనాపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను సమగ్రంగా సమీక్షించాలని కూడా ఎక్స్‌ను ఆదేశించింది. ఆదేశాలను పాటించకపోతే ఐటీ చట్టంలోని సెక్షన్ 79 కింద లభించే 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోవాల్సి వస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## వెనెజువెలాపై అమెరికా దాడి... కాంగ్రెస్ పార్టీ స్పందన

వెనెజువెలాలో చోటుచేసుకున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా బలగాలు అదుపులోకి తీసుకోవడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. ఆదివారం నాడు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "గత 24 గంటల్లో వెనెజువెలాకు సంబంధించి అమెరికా తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సుస్థిరమైన అంతర్జాతీయ చట్టాలను ఏకపక్షంగా ఉల్లంఘించలేరు" అని పేర్కొన్నారు.శనివారం వెనెజువెలా రాజధాని కారకాస్‌పై అమెరికా సైనిక దళాలు భారీస్థాయిలో దాడి చేసి, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తాత్కాలికంగా, వెనెజువెలా పాలనను తామే చూసుకుంటామని కూడా ఆయన స్పష్టం చేశారు. కొన్ని నెలలుగా కొనసాగుతున్న సైనిక సన్నాహాల తర్వాత అమెరికా డెల్టా ఫోర్సెస్ ఈ ఆపరేషన్ నిర్వహించాయి.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నార్కో–టెర్రరిజం వంటి తీవ్రమైన ఆరోపణలపై క్రిమినల్ విచారణ నిమిత్తం మదురోను న్యూయార్క్‌కు తరలించారు. అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆయనపై దాఖలు చేసిన అభియోగపత్రాలను బహిర్గతం చేసిన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. శనివారం రాత్రి ఆయన న్యూయార్క్‌కు చేరుకున్నారు.కాంగ్రెస్ స్పందనకు సమాంతరంగా, వామపక్ష పార్టీలు కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండించాయి. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆదివారం నిరసన చేపట్టాయి. వెనెజువెలాపై అమెరికా సైనిక దురాక్రమణకు పాల్పడిందని సీపీఎం నాయకత్వం ఆరోపించింది. ఆ దేశంలోని చమురు వనరులను చేజిక్కించుకోవడానికే అమెరికా ఈ దాడికి పాల్పడిందని నిరసనకారులు ఆరోపించారు. మరోవైపు, వెనెజువెలాలో తాజా పరిణామాలు ఆందోళన కలిగించే విషయమని భారత ప్రభుత్వం పేర్కొంది.

## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం

- మొదటి పేజి తరువాయి

జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

- మొదటి పేజి తరువాయి

ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## మా పునాది వల్లే ఈ మైలురాయి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు.ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన.. చర్చలతోనే పరిష్కారమని సూచన

వెనిజులాలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా డెల్టా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. వెనిజులాలోని ఓ సైనిక స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం వారిని యుద్ధనౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించాయి. మదురోపై అమెరికా తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, భారీ పరిమాణంలో కొకైన్‌ను అమెరికాకు తరలించారని ఫెడరల్ కోర్టులో అభియోగాలు దాఖలు చేశారు. 1999 నుంచి 2025 వరకు సాగిన ఈ అక్రమ రవాణాకు మదురో నాయకత్వం వహించారని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించారు. ఈ కేసులో మదురో భార్య, కుమారుడితో పాటు పలువురు ఉన్నతాధికారుల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం మదురో న్యూయార్క్‌లోని ఫెడరల్ జైలులో ఉన్నారు.మదురో అరెస్ట్ నేపథ్యంలో వెనిజులా సుప్రీంకోర్టు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించింది. దేశ సమగ్రత, పరిపాలనా కొనసాగింపునకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు పేర్కొంది.

**వెనిజులా పరిణామాలపై భారత్ ఆందోళన**

ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనిజులాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. సంబంధిత పక్షాలన్నీ చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. కరాకస్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

# నేడు ఉపాధి పథకం గ్రామ సభలు

**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 4 :**

కొనకనమిట్ల మండలంలోని గ్రామ పంచాయతీల్లో సోమవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ డి.ఈశ్వరమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్ల వెంట ఉన్న చెత్త కుప్పలు,మురికి కాలువలను శుభ్రం చేసి గ్రామాలను పరిశుభ్ర వాతావరణంలో ఉంచడమే ఈ ప్రత్యేక గ్రామసభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అదేవిధంగా ఉపాధి హామీ కార్యక్రమానికి సంబంధించి పని దినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంపుదల,ఉపాధి హామీ పనుల పురోగతి,అమలు విధానం తదితర అంశాలపై గ్రామసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు.ఇంటి పన్నులను ఆన్లైన్ విధానంలో చెల్లించే విధానంపై గ్రామసభల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,ప్రభుత్వ సేవలను డిజిటల్ పద్ధతుల్లో వినియోగించుకునేలా ప్రోత్సహిస్తామని ఎంపిడీఓ వివరించారు.గ్రామసభల నిర్వహణ కోసం గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు.గ్రామాల ప్రజలు గ్రామ సభలో పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

పెన్ పవర్

ప్రకాశం

# దివ్యాంగుల సంక్షమం ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి








**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 04**

దివ్యాంగుల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల సంక్షమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షమశాఖ డైరెక్టర్ శ్రీ.బి.రవి ప్రకాష్ రెడ్డి, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షమ సంస్థ చైర్ పర్సన్ గుడిపూటి నారాయణస్వామి, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు,దివ్యాంగుల సంక్షమ శాఖ సహాయ సంచాలకులు సీ.హెచ్. సువార్త, ఇతర ప్రముఖులతో కలిసి ముందుగా కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ బ్రెయిలీ స్ఫూర్తితో దృష్టిలోపం, ఇతర దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇంద్రధనస్సు లాంటి 7 వరాలను ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కోసం ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం, స్థానిక సంస్థలు, ఇతర కార్పొరేషన్లలో దివ్యాంగులకు నామినేషన్ ప్రాతిపదికన ప్రాతినిధ్యం, ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర మైనార్టీలకు మాదిరిగానే దివ్యాంగులకు కూడా అందించడం, శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి పథకాలను దివ్యాంగులకు కూడా అందుబాటులోకి తేవడం, టిట్కో వంటి బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ పథకాలలో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో ప్లాట్ల కేటాయింపు, బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, ఏపీ రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు అక్కడే భద్రత పెన్షన్ల పంపిణీ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను మార్చి నెలాఖరులోగా భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా, సంక్షమ కార్యక్రమ ఫలాలను లబ్ధిదారులకు వేగంగా అందించేలా త్వరలోనే దివ్యాంగుల సంక్షమ శాఖ సహాయ సంచాలకుల పోస్టుల్లో ఒక జిల్లాలో చూపులోపం ఉన్న అధికారికి పోస్టింగ్ కూడా ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు ప్రత్యేక ఉపకరణాలను అందిస్తున్నామన్నారు. క్రీడల్లో రాణిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. చూపులోపం ఉన్నప్పటికీ ఇటీవల విశేష ప్రతిభ చూపిన క్రికెటర్లు కరుణ కుమారి, దీపికలను ఏకంగా ముఖ్యమంత్రి అభినందించి, ప్రోత్సాహకాలను ప్రకటించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. దివ్యాంగులను అవహేళన చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. జిల్లాలో దివ్యాంగుల కోసం హాస్టళ్ళు నిర్మించేందుకు అవసరమైన స్థలం కేటాయించాలని ఇప్పటికే కలెక్టర్ ను కోరినట్లు ఆయన చెప్పారు. విద్య, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం ఉపయోగపడే యు.డి.ఐ.డి. కార్డులను దివ్యాంగులందరూ తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అంధులకు అక్షరజ్ఞానం ప్రసాదించి, ఆత్మవిశ్వాసం నింపిన మహనీయులు బ్రెయిలీ అని కొనియాడారు. ఆయా వర్గాల సంక్షమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేసేలా రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మంత్రి సూచన మేరకు ప్రకాశం జిల్లాను వేదికగా ఎంపిక చేసినట్లు తెలిపారు. నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా చర్యలు తీసుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిఆర్ఓ మాట్లాడుతూ దివ్యాంగులకు సింగిల్ రేషన్ కార్డు జారీ చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చొనిచ్చేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు లేఖ రాస్తామని చెప్పారు. ఉద్యోగ ఖాళీల భర్తీలో రోస్టర్ పాయింట్ల అమలులో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూస్తానని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. విజువల్లి ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రవీంద్రబాబు, నేషనల్ ఫెడరేషన్ ఫర్ ది బ్లైండ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామసుబ్బయ్య, విజువల్లి ఛాలెంజ్డ్ అన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రతన్ రాజు, అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి, దివ్యాంగ ఉద్యోగుల ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, గుడ్ న్యూస్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులు, సూర్య చారిటబుల్ ట్రస్ట్, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా ల్యాప్ టాప్ లు పంపిణీ చేశారు. లూయిస్ బ్రెయిలీ క్యాలెండర్ను, దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండరును కూడా ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# సాంప్రదాయ ఎడ్ల పందేలా

# పోటీలను ఆదరిద్దాం

**పాశ్యాత పోకడల దాడినుండి మన సంక్రాంతి సంప్రదాయ**

**ఎడ్ల పోటీలను ఘణంగా నిర్వహించుకుందాం**

**జాతీయ స్థాయి ఎడ్ల పోటీలలో అన్నిజిల్లాల రైతన్నలు పాల్గొనాలి**

**వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం**
**పెన్ పవర్ జనవరి 4**

పాశ్యాత్య పోకడల దాడిలో కనుమరుగు అవుతున్న మన సంక్రాంతి సాంప్రదాయ ఎడ్ల పందేలా పోటీలను ఘణంగా నిర్వహించుకుందామని, జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో రైతన్నలు పార్టీలకు అతీతంగా అందరు పాల్గొనాలని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో జాతీయ స్థాయి ఎడ్ల పందేలా పోస్టరను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలో మొదటిసారిగా జాతీయ స్థాయిలో నాలుగు విభాగలలో ఎడ్ల పందేలా పోటీలను నిర్వహిస్తున్నామని, అన్ని విభాగాల ఎడ్ల పోటీలలో విలువైన, ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తున్నామని అన్నారు. 11వతేదిన రెండు పండ్ల విభాగపోటీలు, 12 న ఆరు పండ్ల విభాగపోటీలు, 13న న్యూ కేటగిరి ఎద్దుల పోటీలు, 14 న సీనియర్ ఎద్దుల పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అన్నం పెట్టే రైతన్నలరైతు జెండా ఎగురాలని,



రైతు శ్రమకు గౌరవంగా, తెలుగు సాంప్రదాయాలకు ఊపిరిగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల పందేలా సంబరాలలోవిజయవంతం చేయాలన్నారు. ఈ పోటీలు ఒంగోలు జాతి పశు ప్రోత్సహక సంఘం నియమ నిబంధనలకు లోబడి పోటీలు జరుగుతాయని అన్నారు.అనంతరంఎడ్ల పోటీలు నిర్వహించే ప్రదేశాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. సీనియర్ ఎద్దుల పోటీలకు మొదటి బహుమతి 1,50000,న్యూ కేటగిరి ఎద్దుల పోటీలకు మొదటి బహుమతి 1,00000,ఆరు పండ్ల విభాగ పోటీలకు మొదటి బహుమతి 60,000,రెండు పండ్ల విభాగ పోటీలకు మొదటి బహుమతి 50,000ఇస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరములకు రాయపాటి విశవేశ్వరరావు 9849562652, అరికట్ల శివారెడ్డి 9441292169 సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాథ్, యంపిపి దొంత కిరణ్ గౌడ్, పుల్లలచెరువు నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైస్ యంపిపి లింగంగుంట్ల రాములు, మండల పార్టీ అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంచు కురిసే వేళలో...

**రోడ్లను, వీధులను కమ్మేస్తున్న దట్టమైన పొగ మంచు.**

**ఉదయం 9 గంటలకు కూడా తగ్గని పొగ మంచు వ్యాప్తి.**

**ఇబ్బందులు పడుతూ, ఆందోళన చెందుతున్న**

**వాహనదారులు ప్రయాణికులు.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 4**

కొమరోలు మండలంలో గత మూడు రోజులు గా పొగ మంచు దట్టంగా కురుస్తున్నది. రోడ్లు, వీధులను పొగ మంచు కమ్మేస్తున్నందువల్ల వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమవుతున్న పొగ మంచు ఉదయం 9 గంటల వరకు కూడా కొనసాగుతున్నది. ముఖ్యంగా రోడ్లను కమ్మేస్తూ, 10 అడుగుల దూరం కూడా కనిపించని విధంగా పొగ మంచు దట్టంగా కురుస్తున్నందువల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉదయం 9 గంటల వరకు కూడా హెడ్ లైట్లు వేసుకుని అతి జాగ్రత్తగా ముందుకు సాగవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎక్కడ, ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయోనని వాహనదారులు ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనితో ఉదయం 9 గంటల వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవలసి వస్తున్నదని వాహనదారులు ప్రయాణికులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లోని వీధులను కూడా పొగ మంచు దట్టంగా కమ్మేస్తున్నందువల్ల ప్రజలు ఒకవైపు చలిని, మరోవైపు పొగ మంచును భరించలేక ఉదయం 8 గంటల వరకు కూడా ఇల్లు వదిలి బయటకు రాలేకపోతున్నారు. ఇంటింటికి పాల సరఫరా చేసే పాల వ్యాపారులు మరింత ఇబ్బందులకు గురవుతూ ఆలస్యంగా పాలసరఫరా చేయవలసి వస్తున్నది. ఇక గిద్దలూరు తదితర ప్రాంతాలలో చదువుకుంటున్న చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగాలు చేసే ఉద్యోగులు ఉదయం 7 గంటలకు బయలుదేర వలసి వస్తున్నందు వల్ల పొగ మంచు కారణంగా ప్రయాణించలేక ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఆందోళన చెందుతున్నారు. అయితే పొలాల్లో సాగుచేసిన పప్పు శనగ పంటకు పొగ మంచు ఎంతో ఉపయోగపడుతున్నదని రైతులు చెబుతున్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు**

**900 మందికి పైగా తరలివచ్చిన రోగులు**

**ఉచితంగా కంటి పరీక్షలు, మందుల పంపిణీ**

**పేదల సేవలో ముందుంటాం**

**-మ్మెల్యే ఇంటూరి**

**భవిష్యత్తులో మరిన్ని**

**వైద్య శిబిరాలు నిర్వహిస్తాం**

**సభా వేదికపై ఎమ్మెల్యే కుమారుడు**

**సందీప్ పుట్టినరోజు వేడుకలు**








**కందుకూరు పెన్ పవర్, జనవరి 4**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరులో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం సూపర్ సక్సెస్ అయ్యింది. కందుకూరు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గం కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. పెదకాకాని శంకర నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన శిబిరంలో 950 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు. మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించగా, వారందరినీ పెదకాకాని శంకర నేత్రాలయకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు.

**శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావులి....**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా ఈ నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, అధికారులు, టిడిపి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడే సభా వేదికపై సందీప్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేకును సందీప్ కట్ చేయగా, అక్కడికి వచ్చిన వారంతా సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి నేత్రవైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

**పేదల సేవకు ప్రాధాన్యతలి**

వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయిన ప్రస్తుత సందర్భంలో, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడ్డ కందుకూరు ప్రాంతంలో భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈసారి అన్ని వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా మల్టీ స్పెషాలిటీ శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. అంచనాలకు మించి భారీగా ప్రజలు తరలివచ్చి, వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే నాగేశ్వరావు సంతోషం వ్యక్తం చేశారు. చివరిగా వైద్య శిబిరంలో సేవలందించిన డాక్టర్లు, ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్యులు, టిడిపి మహిళా కార్యకర్తలు, పార్టీ నేతలకు ఆయన అభినందనలు తెలిపారు.

**900 మందికిపైగా పరీక్షలులి...బీ** ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరంలో 950 మందికి పైగా రోగులు పరీక్షలు చేయించుకున్నారు. వారిలో ఎక్కువమందికి కంటి పరీక్షలు నిర్వహించి చుక్కల మందు అందించారు. మిగిలిన వారిలో 400 మందికి కంటి అద్దాలు అవసరమని తేల్చారు. వారందరికీ ఎమ్మెల్యే గారు సొంత ఖర్చుతో కంటి అద్దాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 250 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారించగా, వారందరినీ రాబోయే రెండు మూడు రోజుల్లో పెదకాకానిలోని శంకర నేత్రాలకు తరలించి ఆపరేషన్లు చేయించబోతున్నారు, అనంతరం అక్కడే రెండు రోజులపాటు చికిత్స చేసి, తిరిగి రోగులను ఇంటిదగ్గర సురక్షతంగా దించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా వైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , శంకర నేత్రాలయ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, స్థానిక వైద్యారోగ్య సిబ్బంది, టిడిపి మహిళా కార్యకర్తలు, వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్య సోదరులను ఘనంగా సత్కరించారు. తొలి విడతగా 15 మంది రోగులను కంటి ఆపరేషన్ నిమిత్తం శంకర్ నేత్రాలయ హాస్పిటల్ కు బస్సులు తీసుకువెళ్లారు. శిబిరానికి విచ్చేసిన రోగులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పోలీస్ అధికారి వి. బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ కే అనూష, కందుకూరు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇంద్రాణి, జిల్లా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, పీహెచ్ యం ఉన్నం పద్మావతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, రూబీ, కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మరాజ్యం, అశ్వినిరాణి, అఖిల, బెజవాడ ప్రసాద్, నల్లూరి సూర్యనారాయణ, చల్లా మహేంద్ర నియోజకవర్గంలో టిడిపి నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అనతికాలంలోనే రాష్ట్ర గుర్తింపు పొందిన కమ్మవారి సేవా సంఘం

### - పి డి సి సి బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య

### - జిల్లా కమ్మవారి సేవా సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 04**

విద్య ఉపాధి అవకాశం కల్పిస్తూ కులమతాలకుతీతంగా విశిష్ట సేవలందిస్తూ అనంతకాలంలోనే ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఇలాగే తమ సేవలను కొనసాగిస్తూ నిరుద్యోగులకు పేదల విద్యకు తమ వంతు తోడ్పాటును అందించాలని ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఒంగోలు నగరంలోని బృందావనం ఫంక్షన్ హాల్ నందు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదు అనే ఉద్దేశంతో పని చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలలో సహాయం చేయడం జరుగుతుందని, కమ్మ సోదరులందరూ ఐకమత్యంగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. టిఎన్ యూ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ రూపొందించిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వెబ్ సైట్ ను



ఆంధ్ర ప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చనూతల గోపీచంద్ ఆవిష్కరించారు. విద్యార్థులు చదువుల నిమిత్తం స్కాలర్షిప్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ విజయవాడ కమ్మ సంఘం ఉపాధ్యక్షులు గుమ్మడి రామకృష్ణ, ప్రముఖ రచయిత మన్నె శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఆలా హనుమంతరావు,



పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మందాడి రాఘవరావు, కాట్రగడ్డ రఘుపతిరావు, రావుల పద్మజ , మోపర్తి లక్ష్మనారాయణ, బొడ్డపాటి వెంకట్, కోటపాటి కాశీ రావు, వడ్డంపూడి సుజాత రావు, సంఘ కార్యవర్గ సభ్యులు, కమ్మ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెనుజులాపై అమెరికా దాడి హేయం - సిపిఎం




**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 04**


వెనుజులాపై అర్ధరాత్రి ఉగ్రదాడికి తెగబడి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు నికోలాస్ మధురోను, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్ ను బంధించేందుకు అమెరికా చేపట్టిన సామ్రాజ్యవాద చర్యలను ఖండిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఒంగోలులో నిరసన కార్యక్రమం చేపట్టారు. నగరంలోని సాగర్ హోటల్ సెంటర్ వద్ద నిర్వహించిన ఈ నిరసనలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమెరికా జోక్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక ఆయిల్ నిక్షేపాలను సొంతం చేసుకుని ఆర్థిక మాంద్యం నుంచి గట్టెక్కేందుకు మాదకద్రవ్యాలున్నాయని సాకు చూపి వెనుజులాపై నియంతలా ఉగ్ర దాడికి తెగబడ్డ ట్రంప్ చర్యలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అప్రజాస్వామికంగా దురాక్రమణకు పాల్పడి మధురో ఆయన సతీమణిని బందించిన ట్రంప్ తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేస్తున్న లాటిన్ అమెరికా దేశాలపై అణచివేత చర్యలకు పాల్పడుతున్నట్లు ఏకరువు పెట్టారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అమెరికా నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ఏకం కావాలని అమెరికా నిరంకుశ చర్యలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య, పెంట్యాల హనుమంతరావు జి రమేష్, జి. శ్రీనివాసులు, నెరుసుల వెంకటేశ్వర్లు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 18న సిపిఐ వందేళ్ల పండుగ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ పిలుపు

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 04**

ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో జరిగే 100 సంవత్సరాల పండుగ ముగింపు ఉత్సవాల సందర్భంగా జరిగే భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ పిలుపునిచ్చారు. ఒంగోలు లోని మల్లయ్య లింగం భవనంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించడమే కాకుండా, స్వతంత్రానంతరం బడుగు బలహీన వర్గాల కోసం, కార్మిక చట్టాల కోసం, కూలి రేట్లు పెంపు కోసం, నిరుపేదలకు భూమిని పంచడం కోసం, దొరల పాలను మట్టు పెట్టడం కోసం, రైతాంగ సమస్యల కోసం, దున్నేవాడికే భూమి దక్కటం కోసం, మహిళ రక్షణ చట్టాల కోసం అనేక పోరాటాలు సాగించి విజయాలు సాధించిన ఘనత సిపిఐకే దక్కుతుందని పేర్కొన్నారు. వందల సంవత్సరాల కాలంలో అనేక పార్టీలు పుట్టడంతో పాటుగా, కనిపించకుండా పోయాయి అన్నారు.




ఈనెల 18న తెలంగాణ ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలకు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి తరలి వచ్చేలా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రామకృష్ణ, నల్లూరి మురళి, అందే నాసరయ్య,వి. హనుమారెడ్డి, డి. శ్రీనివాస్,యం. రమేష్, కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాసులు, యం. విజయ, ఆర్.లక్ష్మ, యస్.కె. ఖాసీం కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

### -దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్




**కందుకూరు పెన్ పవర్, జనవరి 4:**

ఉపాధి హామీ చట్టానికి అంబేద్కర్ పేరు పెట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం కందుకూరు వచ్చిన నీలం నాగేంద్రరావు స్థానిక స్కందపురి మున్సిపల్ పార్కులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మోదీ సర్కారు జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం సబబే అని, అయితే రాముడు పేరు పెట్టడం సరికాదన్నారు. దేశంలోని శ్రామికులకు ఉపాధి కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందన్నారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టి కాంగ్రెస్ పార్టీ తప్పు చేసిందన్నారు. గాంధీ ఈ దేశంలోని శ్రామికులకు ప్రతినిధి కాదన్నారు. అంబేద్కర్ ఒక్కరే శ్రామిక వర్గ ప్రతినిధన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు ద్రోహం చేసిందని, అంబేద్కర్ వల్లే ఛాయ్ వాలా అయిన తాను ప్రధాని అయ్యానని మోడీ పదే పదే చెప్తున్నారే తప్ప అంబేద్కర్ స్మారకంగా ఒక్క పథకం కూడా తీసుకురాలేదన్నారు. మహా త్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ఃవికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ ఆజీవిక మిషన్-గ్రామీణ్ (వీబీ-జీరామ్ జీ)ఃగా మార్చిన బిల్లును మంగళవారం లోక్సభలో ప్రవేశపెట్టారన్నారు. పేరు మార్చే పేరుతో లోక్ సభలో ప్రవేశ పెట్టిన బిల్లులో పథకంలో నిధుల గ్యారంటీని 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించుకుందన్నారు. రాష్ట్రాల వాటా 10 నుంచి 40 కి పెంచడం, పథకాన్ని నీరు మార్చడమే అన్నారు. ఃవీబీ-జీరామ్ జీః బిల్లు రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ పథకం కింద ఊళ్లో ఏ పనులు చేపట్టాలో గ్రామపంచాయతీ నిర్ణయించేదని, ప్రస్తుత బిల్లు ఆ హక్కుతో పాటు, నిధులను ఎలా కేటాయించాలనే హక్కును కూడా కేంద్రానికి దఖలుపరుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, ఎప్పటిలానే 90 శాతం నిధుల్ని కేంద్రమే భరించాలని, పనుల ఎంపిక హక్కును పంచాయతీలకే ఉంచాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విముక్తి చిరుతల కక్ష పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు మిడసల ఆదినారాయణ, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు పాలేటి కోటేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సొసైటీ అధ్యక్షుడు వేలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ.. పొడ దుప్పి మృతి





**వలేటివారిపాలెం, పెన్ పవర్ జనవరి 4**

అయ్యవారిపల్లి గ్రామం ఉదయం 8 గంటల సమయంలో తెల్ల పొడ దుప్పి ( జింక) 167 బి నేషనల్ హైవే దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని (జింక) అక్కడికక్కడే చనిపోయింది. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు పంచనామ కొరకు స్థానిక వలేటివారిపాలెం పశువైద్య శాలకు తరలించారు. వలేటివారిపాలెం సహాయ సంచాలకులు డాక్టర్ చెన్నకేశవులు ఆదేశాలమేరకు పోకూరు పశువైద్యులు సుధాకర్ పొడ దుప్పికి శవ పరీక్ష నిర్వహించి అటవీ శాఖ అధికారుకు అప్పగించారు. అటవీ శాఖ అధికారులు మొగిలిచర్ల ఫారెస్ట్ లో పొడ దుప్పి ని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మొబైల్ వెటరినరీ క్లినిక్ పశు వైద్యులు వాసంతి, సిబ్బంది కిరణ్, అభి, అటవీ శాఖ అధికారులు ఎఫ్ ఎస్ ఓ కె. సురేష్, ఎఫ్ బిఓ వి. హనుమంతరావు, యాగంటి పాల్గొన్నారు.

# నేడు 9 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**తాటిచెర్ల సబ్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామానికి, చింతలపల్లి ఫీడర్లోని 8 గ్రామాలకు సరఫరా నిలిపివేత**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 4**

కొమరోలు మండలం లోని 9 గ్రామాలకు ఈనెల 5వ తేదీ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమ రోలు విద్యుత్ శాఖ ఏయి ఎం శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొమరోలు మండ లంలో కొనసాగుతున్న కొత్త లైన్లో ఏర్పాటులో భాగంగా ఈనెల 5వ తేదీన 9 గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.తాటిచెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని అలసందలపల్లి గ్రామంలో కొత్త లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ,ఆ కారణంగా ఆ గ్రామానికి ఈనెల ఐదవ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా ఆయన చెప్పారు.అలాగే చింతలపల్లి ఫీడర్ పరిధిలోని హనుమంతరాయుని పల్లె, కసినేపల్లె ,గోహరపల్లి, కొత్తపల్లి, ఓబులాపురం, కూరాకువానిపల్లె, చింతలపల్లె ,వర్ధనపల్లె గ్రామాలలో కూడా కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆ కారణంగా ఆ గ్రామాలకు ఐదవ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా ఆయన వివరించారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలకు ఈ-ఆటోస్ - మంత్రి డా. డోలా





**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 04**

గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయుటకు ఈ- ఆటోస్ ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో కొండేపి, టంగుటూరు, సింగరాయకొండ మండలాలకు సంబంధించిన ఈ-ఆటోస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరావు, ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్. పద్మ, డీపీఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ కె. మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సర్పంచులు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్,పారిశుద్ధ్య కార్మికులు డీపీఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుల మధ్య ఇంటూరి సందీప్ పుట్టినరోజు వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, జనవరి 4:**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ తన పుట్టినరోజు వేడుకలను, కందుకూరు పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఆదివారం జరుపుకున్నారు. బంధువులు, మిత్రులు, సన్నిహితులతో కలిసి పాఠశాలలో కేక్ కట్ చేసి, దివ్యాంగ విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి సహా సిబ్బంది, వార్డు నాయకులు సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సందీప్ ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. సాయంత్రం విద్యార్థులందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య, కుమారుడు అవినాష్, పార్టీ నాయకులు నల్లూరి సూర్యనారాయణ, ముప్పవరపు వేణు, గుమ్మ శివ, మచ్చ మనోహర్, చల్లా మహేంద్ర, చుంచు వేణు, కొండలరావు, అత్తంటి శివకృష్ణ, నాదెండ్ల మధు, కొండల్, లక్ష్మణరావు, చక్క కేశవ, బద్దిపూడి శికామణి పాల్గొన్నారు.

# మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి!!

## అంతరించి పోతున్న కళలను మళ్ళీ ప్రోత్సహించాలి

## గిద్దలూరులో సంక్రాంతి సంబరాలు: ముగ్గుల పోటీల్లో మహిళల ప్రతిభ

## విజేతలకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్యే ముత్తుముల








**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 4**

గిద్దలూరు పట్టణంలోని టెన్నిస్ కోర్టు ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది. ప్రముఖ పత్రిక యాజమాన్యం, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఃసంక్రాంతి ముగ్గుల పోటీలుః అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీల్లో గిద్దలూరు పట్టణంలోని వివిధ వార్డుల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గీసిన రంగురంగుల రంగవల్లులు గొబ్బెమ్మలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు తమ సృజనాత్మకతను చాటుతూ వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు నిశితంగా పరిశీలించి విజేతలను ఖరారు చేశారు. ఈ ముగ్గుల పోటిల్లో మొదటి విజేతగా కృష్ణంశెట్టి పల్లె గ్రామానికి చెందిన మొర్రిబోయిన పద్మ, రెండవ విజేతగా గిద్దలూరు పట్టణానికి డి. శారద, మూడవ విజేతగా గిద్దలూరు పట్టణానికి చెందిన దుద్యాల వందన లు విజేతలుగా నిలిచారు . గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి: రిఫ్రిజిరేటర్ (ఫ్రిజ్)ద్వితీయ బహుమతి: వాషింగ్ మెషీన్ తృతీయ బహుమతి: గ్రైండర్, బహుమతులను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి విజేతలకు అందజేశారు. వీరితో పాటు పోటీల్లో పాల్గొన్న 25 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు, పోటిల్లో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక బహుమతులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గెలుపొందిన విజేతలు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. అంతరించిపోతున్న మన సంస్కృతి సంప్రదాయాలను, కళలను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పండుగ పూట మహిళలంతా ఒకే చోట చేరి ఇలాంటి పోటీల్లో పాల్గొనడం సంతోష కరమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పత్రిక యాజమాన్యాన్ని, మహిళలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ అపత్రిక ఒంగోలు బ్రాంచ్ మేనేజర్ ఐవీ సుబ్బారావు, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ ఈవీ రమణబాబు, గిద్దలూరు మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, స్థానిక కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి, పార్లమెంట్ నాయకులు గుర్రం దానియేలు, అంబవరం శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బొజ్జా రంగనాథ్, షేక్ పెద్ద మస్తాన్, గోపారపు గోపాల్ రెడ్డి, బిల్లా రమేష్, లోక్కు రమేష్, ఉలాపు బాల చెన్నయ్య, బోయిలపల్లె కిషోర్, బద్రి బాషా, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 04**

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని 16వ నెంబర్ జాతీయ రహదారిపై శాంతినగర్ వద్ద శనివారం అనగా 3తేదీ సాయంత్రం చోటు చేసుకుందని స్థానిక వి.వెంకట్రావు ఆదివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్ వద్ద శనివారం సుమారు సాయంత్రం 6 గంటల నుంచి 6:15 నిమిషాల మధ్యలో శాంతి నగరం గ్రామానికి చెందిన కొమరగిరి రామయ్య(40) అను వ్యక్తి శాంతి నగరం విలేజ్ నుండి ఎస్టీ కాలనీకి వెళ్ళు నేషనల్ హైవేను కాలినడకన దాడుచుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టైనది. గాయపడిన రామయ్యను హుటాహుటిన కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందారని తెలిపారు. మృతుడి భార్య లక్ష్మమ్మ ఇచ్చిన కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకట్రావు తెలియజేశారు.

# దారేల బీటీ రోడ్డు మంజూరుకు జీసీసీ చైర్మన్ కు వినతి

* దారెల పంచాయతి సర్పంచ్ పొంగి పాండురంగస్వామి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 04.** ముంచంగిపుట్టు మండలంలోని దారెల పంచాయితీ దారేల నుండి కిలగడ వరకు అదేవిదంగా గన్నేడ జంక్షన్ నుండి వనభసింగి పంచాయతీ టోంగికోట వరకు బీటీ రోడ్డు మంజూరు చెయ్యాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లు దారేల పంచాయతీ సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దారెల నుండి కిలగడ వరకు రోడ్డు పూర్తిగా పాడైందని ప్రస్తుతానికి కనీసం రెండు రోడ్లు నిర్మాణానానికి నిధులు మంజూరు చేయించాలని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను కోరగా త్వరలో రోడ్డు మంజూరు చేయిస్తానని జిసిసి చైర్మన్ హామీ ఇచ్చారని సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గడుతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెల్కమ్ వంగవీటి రాధ : ప్రియాంక దండి





**విశాఖ పెన్ పవర్ జనవరి 4:** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాపుల ఆరాధ్య దైవం వంగవీటి రంగా కుమారుడు, వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారాన్న వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోందని, అది నిజమైతే సంతోషంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తామని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఒక ప్రకటన విడుదల చేసారు. వంగవీటి రంగా చివరి వరకు కాంగ్రెస్ పార్టులోనే ఉన్నారు, ఆయన ఆత్మ ఎప్పటికి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటుంది, ఆయన కుమారుడు వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీ నుండే శాసనసభ్యుడిగా గెలుపొందారు, తరువాత వివిధ రాజకీయ పార్టీలు రాధను వాడుకున్నాయి తప్పా తగిన గౌరవం ఇవ్వలేదు, వంగవీటి కుటుంబం అనుబంధం కాంగ్రెస్ తోనే ముడిపడి ఉందని, ఆయన తిరిగి సొంత గూటికి వస్తే గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాం, పార్టీలో ఆయనకు తగిన గౌరవం కాంగ్రెస్ లో దక్కుతుంది, రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో రాధ కీలక పాత్ర పోషిస్తే రంగా ఆత్మ శాంతిస్తుంది, కాపులకు రాధ స్వయంగా న్యాయం చేయవచ్చు అని ప్రియాంక దండి అన్నారు, ఇప్పుడు వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీకి ఉంది, ఆయన వస్తే మనస్ఫూర్తిగా స్వాగతిస్తాం, కాపులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆమె గుర్తు చేసారు.

# అధికారం మాది నీకు దిక్కున్న చోట చెప్పుకో

## ప్రోటోకాల్ పాటించడం లేదని అంటావు గతంలో నువ్వు పాటించావా, నువ్వా మాకు చెప్పేది

## నిన్నాగాక మొన్న రాజకీయాలలోకి వచ్చావు, రాజకీయాలలో గౌరవం నేర్చుకో

## ఎమ్మెల్యే తాటిపర్తిపై టీడీపీ ఇంచార్జి ఘాటు విమర్శలు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 4**

ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించడంలేదని జిల్లా పరిషత్ సమావేశంలో అధికారులను బెదిరించావు ఇక్కడ ఏ అధికారి నీ బెదిరింపులకు భయపడడు, అధికారం మాది అధికారంలో మేమున్నాం నీకు దిక్కున్న చోట చెప్పుకో అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు ఘాటు విమర్శలు చేసారు.ఆదివారం పాత్రికేయుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ ఇంచార్జికి ఏం అధికారం ఉందని మాట్లాడుతున్నావు, 90వేలమంది నాకు ఓటువేశారు వారికీ న్యాయం చేయవలసిన బాధ్యత నాకుంది,ఎన్నికలకు నాలుగు నెలల ముందు వచ్చి ప్రోటోకాల్ పద్దతిని ధ్వంసం చేసి ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రారంభోత్సవాలలో నీపేరు వేయించుకున్నావు అన్నారు. నీకు ఏం పదవి ఉందని ఆసరా చెక్కులను పంపిణిచేసావు, అధికారులపై పెత్తనం చేసావు, ప్రభుత్వకార్యక్రమాలలో పాల్గొన్నావు,ఈ రోజు నంగనాచిలాగా మాట్లాడుతున్నావు, మేము నీలాగా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయలేదని, నీకు ఒక న్యాయం మాకు ఒక న్యాయం వుంటుందా అని అన్నారు. నీ బేదిరిపులకు నియోజకవర్గంలొ ఏ అధికారులు బేదరని ప్రోటోకాల్ విషయంలో కోర్టుకు పోతావో, స్పీకర్ కు చెప్పుకుంటావో దిక్కున్న చోట చెప్పుకో అని అన్నారు.ఈ కార్యక్రమంలొ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున,చేకూరి సుబ్బారావు,మంత్రునాయక్, వేగినాటి శ్రీనివాస్, తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.




# ఆర్.వి అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి




**కందుకూరు పెన్ పవర్, జనవరి 4**

కందుకూరు నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో బ్రాహ్మణ సంఘం అధ్యక్షలుగా రావులకొల్లు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆర్ వి ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, అదేవిధంగా బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాననీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మంచిరాజు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన వాయిదా

**మార్కాపురం, పెన్ పవర్, జనవరి 4**

జిల్లాలో ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన వాయిదా పడినట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు తెలిపారు. ముందుగా సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై శనివారం కలెక్టర్ ఇన్‌ఛార్జి ఎప్పీ హర్షవర్ధన్‌రాజు, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, మత్తుమల అశోక్‌రెడ్డి, తెదేపా వైపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, అధికారులతో సమీక్షంచారు. అనంతరం దోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం తర్లుపాడు రోడ్డులోని సాయిబాలాజీ పాఠశాల ఎదుట సీఎం బహిరంగ సభకు స్థలం సైతం ఎంపిక చేశారు. కొన్ని అనివార్య కారణాలతో చివరి నిమిషంలో పర్యటన వాయిదా పడినట్లు ప్రకటించారు. తిరిగి పర్యటన ఎప్పుడనేది త్వరలోనే ప్రకటించ నున్నుట్లు తెలిపారు. వీరివెంట ఇన్‌ఛార్జి జేసీ ఓబులేసు, ఉప కలెక్టర్ వెంకటశివరామిరెడ్డి తదితరులున్నారు.


# యూ.టీ.ఎఫ్- గిద్దలూరు డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## మహిళా ఉపాధ్యాయినీలకు సన్మానం




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 4**

గిద్దలూరు పట్టణంలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని మార్కాపురం జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కార్యదర్శి మాధవి దేవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి అశ్వని కుమార్, ప్రధానోపాధ్యాయినీలు లక్ష్మదేవి, మంజూరేఖ, భారతి లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. మండల విద్యాశాఖ అధికారి అశ్విని కుమార్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయినీలు విద్యాభివృద్ధికి బాగా కృషి చేస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లా కార్యదర్శి పిచ్చయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శనీయమని, ఆమె స్ఫూర్తితో మహిళలు ఉన్నతమైన ఆశయాలు సాధించాలన్నారు. సభాధ్యక్షురాలు మాధవి దేవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా పలు మహిళ ఉపాధ్యాయినీలు సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరించారు. గిద్దలూరు మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలకు చెందిన మహిళా ఉపాధ్యాయునీలకు జిల్లా కార్యదర్శి మాధవ దేవి, గిద్దలూరు మండల ఉపాధ్యక్షురాలు రంగ సుధా, మండల కన్వీనర్ నాగమణి, జిల్లా కౌన్సిలర్ సుభాషినీ, జయప్రద చేతుల మీదుగా నోటుబుక్స్,కీ చైన్స్,పెన్నులు పూలమాల దుశ్శాలువతో ఘన సన్మానం చేశారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన వరలక్ష్మమ్మను, చంద్రకళను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల సభ్యులు హాజరై జయప్రదం చేసినందుకు సభాధ్యక్షులు మాధవి దేవి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలం ఉపాధ్యక్షురాలు రంగ సుధా, మండల కన్వీనర్ నాగమణి, జిల్లా కౌన్సిలర్ సుహాసిని, అనురాధ, శ్రీదేవి, జయప్రద ,సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ హరికుమార్, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి , ట్రెజరర్ మురళీధర్ రెడ్డి, కొమరోలు మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ,సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, జయచంద్రా రెడ్డిలు పాల్గొన్నారు. రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు క్రియాశీలకంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కార్యదర్శి మాధవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి అశ్వని కుమార్ హాజరై ప్రారంభ ప్రసంగం చేశారు. గిద్దలూరు మండల ప్రధానోపాధ్యాయినీలు లక్ష్మదేవి , మంజు రేఖా,భారతి ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలు తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో మహిళ సాధికారికతపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆవుల రాజు , సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో మునిగి యువకుడి మృతి

**మేదరమెట్ల, పెన్ పవర్, జనవరి 4**

ఈతకు వెళ్లిన ఓ యువకుడు చెరువులో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . రాచపూడి గ్రామానికి చెందిన పిల్లి చిన్నబాబు (21) అనే యువకుడు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ఈత కోసం చెరువు వద్దకు వెళ్లాడు. ముందుగా చిన్నబాబు చెరువులోకి దిగాడు. చెరువులో పూడిక ఉండటంతో అందులో ఇరుక్కుని ఊపిరాడక మృతి చెందాడు. ఎంతకీ బయటకు రాకపోవడంతో ఒడ్డుపై ఉన్న స్నేహితులు గ్రామస్థులకు సమాచారం అందించారు. స్థానికులు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్సై సురేష్ బాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మాయి

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** సింహాచల క్షేత్రంలోని ప్రసిద్ధ శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మాయి దంపతులు ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో ఆలయ పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి, న్యాయమూర్తి దంపతులు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోర్కెలు నెరవేర్చే శక్తి స్తంభంగా ప్రసిద్ధిగాంచిన ఈ కప్పస్తంభాన్ని దర్శించుకోవడం ప్రత్యేక విశేషంగా భావిస్తారు.

అనంతరం వారు గర్భాలయంలోకి ప్రవేశించి శ్రీస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మహిమలు, సింహాచల క్షేత్ర విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతను న్యాయమూర్తి దంపతులకు వివరించారు.

దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు జస్టిస్ జ్యోతిర్మాయి దంపతులకు మంత్రపుష్పాలతో వేద



ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో వారిని ఘనంగా సత్కరించి, సింహాద్రి అప్పన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. న్యాయమూర్తి దంపతుల దర్శనంతో ఆలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది.

# అల్లూరి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా బుల్లిబాబు నియామకంపై హర్షం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బుల్లిబాబును రెండోసారి నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీలేరు, దుప్పులవాడ, దారకొండ, గుమ్మిరేవుల పంచాయతీల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బుల్లిబాబు నియామకం శుభపరిణామమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నియోజకవర్గ స్థాయిలో ఇన్‌చార్జిలను నియమించాలని అధిష్టానాన్ని కోరారు. ముఖ్యంగా వెనుకబడిన జీకే వీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాలు కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నాయని, ఈ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఇన్‌చార్జిలను నియమించి పార్టీని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ విస్తృత స్థాయి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసు, సీలేరు పంచాయతీ టౌన్ అధ్యక్షుడు వానపల్లి అప్పారావు, ఉపాధ్యక్షుడు మైలుపల్లి సత్తిబాబు, దుప్పులవాడ పంచాయతీ మాజీ సర్పంచ్ అల్లంగి రాజు, మండల అధ్యక్షుడు కిల్లో సొన్ను, దారకొండ పంచాయతీ అధ్యక్షుడు పోతురాజు మల్లు దొర, ఉపాధ్యక్షుడు శెట్టి చిన్నబ్బాయి, గుమ్మిరేవుల పంచాయతీ అధ్యక్షుడు పూజారి బాబురావు, ఉపాధ్యక్షుడు కొర్రా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సీలేరులో విద్యార్థుల చిత్రలేఖన ప్రదర్శన

మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 4:**మత్తు పదార్థాల వల్ల కలిగే సామాజిక దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో గత డిసెంబర్‌లో సీలేరు ఏపీ జెన్కో కళ్యాణ మండపంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ఎంపికైన ఉత్తమ చిత్రాలను ఆదివారం సీలేరు రామాలయం సమీపంలో ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ చిత్రలేఖన ప్రదర్శన ప్రజలకు ఆకట్టుకునేలా నిలిచింది.విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడం, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై సమాజంలో అవగాహన కల్పించడం, "నేటి బాలలే రేపటి పౌరులు" అనే భావనను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో స్థానికంగా ఉన్న ఐదు పాఠశాలలకు చెందిన సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పోటీల్లో ఏపిటిడబ్ల్యూ ఆర్ఎస్ విద్యార్థి ఎం. నరేంద్ర మొదటి బహుమతి (రూ.1500 నగదు), డీఏవీ స్కూల్ విద్యార్థిని ఎస్. మీనాక్షి రెండో బహుమతి (రూ.1000 నగదు), డీఏవీ స్కూల్ విద్యార్థిని ఎస్‌కే. నస్రీన్ సుల్తానా మూడో బహుమతి (రూ.500 నగదు) దక్కించుకున్నారు. నాలుగో బహుమతిని ఏపీడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కుయిలంగి లలిత, ఐదో బహుమతిని ఏపిటిడబ్ల్యూ ఆర్ఎస్ విద్యార్థి కె. సుశాంత్ కుమార్ సాధించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ జెన్కో డీఈ రాజేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, డా. అఖిల్ (ఎంఓ, డీఎం & హెచ్ఓ, పాడేరు), స్థానిక ఎస్ఐ యాసిన్, బిసిసెల్ కన్వీనర్ కారే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఏపీ ట్రైబల్ ఆశ్రమ పాఠశాల వార్డెన్ పసుపులేటి శకుంతల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# కుంబిరిపడలో శ్రీ పోతురాజు పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

- క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన ఒడిస్సా లమతపుట్టు జట్టు.
- టీడీపీ నాయకుడు చెండా బాపూజీ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 04.**మండలంలో గల మాకవరం పంచాయితీ, కుంబిరిపడలో శ్రీ పోతురాజు పండగ సందర్భంగా సర్పంచ్ వి గంగాధర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు టిడిపి నాయకుడు చెండా బాపూజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగాయని, ఒడిస్సా లంతపుట్ జట్టు విజేతగా నిలిచిందని, అరబీరు జట్టు టోర్నమెంట్లో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతకు ప్రైజ్ మనీ 15 వేల రూపాయలతో పాటు క్రికెట్ కప్ ను అందించామన్నారు. అదే విధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన అరబీరు జట్టుకు 10 వేల రూపాయలు ప్రైజ్ మనీతో పాటు కప్ ను అందించినట్లు తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతగా ఏనుగురాయి జట్టు, రన్నర్ గా పనసపుట్టు జట్టు నిలిచినట్లు బాపూజీ పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని ఏనుగురాయి పంచాయతీ నడుమూరు, అలడాముల గ్రామాలలో స్టార్ యూత్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ లు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింగరావు తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమాలలో టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి గోల్లోరి రఘునాథ్, పంచాయితీ టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపాల్, గ్రామ పెద్దలు చెండా దయనిది, బిసోయి రాంచందర్, కొర్ర రామరాజు, వంతల నాగేష్, బి రాంచందర్, పాంగి సురేష్, బిసోయి బిసానాథ్, గోల్లోరి వాసు, చందు, నాగేశ్వరరావు, ప్రహ్లాద్, పులందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంలో వైభవంగా 'రాపత్తు' ఉత్సవం

'త్రివిక్రమ' రూపంలో భక్తులను పరవశింపజేసిన అప్పన్న స్వామి

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :**ఉత్తరాంధ్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో నిర్వహిస్తున్న వార్షిక 'రాపత్తు' ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన ఆదివారం నాడు, స్వామివారు 'త్రివిక్రమ అవతారం'లో భక్తులకు దర్శనమిచ్చి అపూర్వ ఆధ్యాత్మికానుభూతిని కలిగించారు. నిన్నటి వామనావతారానికి కొనసాగింపుగా, నేడు స్వామివారు మూడు లోకాలను కొలిచిన విరాట్ త్రివిక్రమ స్వరూపంలో దర్శనమివ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బలి చక్రవర్తి అహంకారాన్ని అణచి ధర్మాన్ని ప్రతిష్ఠించిన త్రివిక్రముడి లీలను ప్రతిబింబించేలా అలంకరణలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు, ఏఈఓ కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లు క్రమబద్ధంగా చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి. పి. రాజగోపాల్ మార్గదర్శకత్వంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు తదితర అర్చక స్వాములు, ఉత్సవమూర్తి అయిన శ్రీ గోవిందరాజ స్వామి వారిని త్రివిక్రముడి రూపంలో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. స్వర్ణాభరణాలు, పుష్పాలంకరణ, వస్త్రాలంకారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ధూపదీప నైవేద్యాల అనంతరం స్వామివారికి శాస్త్రోక్తంగా



షోడశోపచార పూజలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నాదాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఆలయం దివ్య నాదాలతో మార్మోగింది. అనంతరం స్వామివారి తిరువీధి ఉత్సవం క్షేత్ర మాడ వీధుల్లో వైభవంగా సాగింది. అలంకరించిన వాహనంపై స్వామివారి విహారం, భక్తుల కోలాటాలు, హారతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, త్రివిక్రమ రూపంలో దర్శనమిచ్చిన అప్పన్న స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, దేవస్థాన సిబ్బంది సమన్వయంతో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో కూడా రాపత్తు ఉత్సవాలు మరింత వైభవంగా కొనసాగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం సంప్రదాయాలు, మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆలయానికి విచ్చేసిన గౌరవ న్యాయమూర్తికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత, సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి బి.సత్య శ్రీనివాస్ సాదరంగా స్వాగతం పలికారు.


ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు నాదస్వర మేళతాళాల నడుమ వేదమంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలోకి ప్రవేశం చేయించారు.

ఆలయ సంప్రదాయం ప్రకారం గౌరవ న్యాయమూర్తి స్వామివారి అత్యంత మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మహిమ, క్షేత్ర ప్రాధాన్యత, శాస్త్రోక్త విశేషాలను వివరించారు.

దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు జస్టిస్ శ్రీనివాస్ కి శాస్త్రోక్తంగా వేద ఆశీర్వచనము అందజేశారు. తదుపరి దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రంతో గౌరవ న్యాయమూర్తి గారిని ఘనంగా సత్కరించారు. దేవస్థానం ఈవో స్వామివారి ప్రసాదాలు మరియు చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అధికారులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని భక్తిభావంతో నిర్వహించారు.

# దుడ్డుఖల్లు పంచాయతీలో గ్రామ ముస్తాబు కార్యక్రమం.

పంచాయతీలో ప్రతి గ్రామం శుభ్రంగా ఉంచడమే నా లక్ష్యం.సర్పంచ్ నిమ్మక నీలావతి.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 04 పెన్ పవర్.** అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్న దుడ్డుఖలు పంచాయితీ.కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల వ్యవధిలోనే పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతున్న స్థానిక సర్పంచ్ నిమ్మక నీలావతి.ఆధ్వర్యంలో సంక్రాంతి పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ ముస్తాబు కార్యక్రమం ద్వారా గత రెండు రోజుల నుండి పంచాయతీలో పలు గ్రామాలను పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ మేరకు సర్పంచ్ నీలావతి మాట్లాడుతూ.గ్రామం చుట్టుపక్కల ఉన్నటువంటి చెత్తను మరియు పంచాయతీ కేంద్రమైన దుడ్డుఖలు గ్రామమధ్యలో పాడుబడిన ఇళ్లను కూల్చి గ్రామం మొత్తం సుందరంగా తీర్చిదిద్దుతున్నామని. కొత్తవలస గ్రామంలో డ్రైనేజీ నిల్వ ఉన్న ప్రదేశాన్ని జెసిపి ద్వారా శుభ్రంచేస్తూ ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి సదుపాయాలు చేసామన్నారు.అలాగే దొరజమ్ము,లోవలక్ష్మీపురం చింతలపాడు గ్రామాలలో కాలువల పూడిక తీత రోడ్డుకు ఇరువైపులా జంగిల్ తొలగించి శుభ్రం చేస్తూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని సర్పంచ్ అన్నారు.మన ఒంటిని ఇంటిని ఎలా అయితే శుభ్రం చేసుకుంటామో మన గ్రామ చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాలను కూడా అంతే పరి శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అవగాహన కల్పిస్తూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ఎస్టీ మోర్చ నిమ్మక సింహాచలం.పంచాయతీ సెక్రెటరీ.రామకృష్ణ,వై సర్పంచు.గోల.రేవతి,వార్డ్ మెంబర్.బిడ్డిక సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానాన్ని ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ ఎ.హరి హరనాథ శర్మ దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి జస్టిస్ హరి హరనాథ శర్మకి ఆలయ సంప్రదాయానుసారం ఘన స్వాగతం లభించింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరనెబ ఏఈఓ కె. తిరుమలేశ్వరావు పర్యవేక్షణలో ఆలయ పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం న్యాయమూర్తి ఆలయ ప్రాంగణంలో ఉన్న కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే 'శక్తి స్తంభం'గా ప్రసిద్ధిగాంచిన ఈ స్తంభాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు స్వామివారి వైశిష్ట్యం, క్షేత్ర మహాత్మ్యాన్ని న్యాయమూర్తికి వివరించారు.

దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు జస్టిస్ హరి హరనాథ శర్మకి మంత్రపుష్పాలతో వేద ఆశీర్వచనం అందజేశారు. తదుపరి ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో గౌరవపూర్వకంగా సత్కరించి, సింహాద్రి అప్పన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడెం కొత్త వీధిలో 5న గ్రామ సభకు ఆహ్వానాలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఈ నెల 5వ తేదీ సోమవారం నిర్వహించనున్న గ్రామ సభను విజయవంతం చేయడానికి అధికారులు సన్నాహాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గూడెం కొత్త వీధి పంచాయతీ సెక్రటరీ, డిప్యూటీ ఎంపీడీవో కిట్లంగి బాలకృష్ణ గ్రామ సభకు హాజరుకావాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులకు స్వయంగా ఆహ్వాన పత్రాలు (నోటీసులు) అందజేశారు.గ్రామ సభకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తప్పనిసరిగా హాజరై గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించాలన్న ఉద్దేశంతో ఈ ఆహ్వానాలు అందజేశామని తెలిపారు. ఇందులో భాగంగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, పేసా సభ్యులు గొర్లే వీర వెంకట్‌ను కలిసి గ్రామ సభకు రావాలని కోరుతూ అధికారిక లేఖను అందజేశారు.గ్రామ సభలో పంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చ జరగనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఎముకలకు పుష్టినిచ్చే కూరగాయలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** చలికాలంలో ఒక్కోసారి ఎముకలు, కీళ్ళు తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. ముఖ్యంగా అరవై ఏళ్లు పైబడిన వారిలో ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. అయితే నేటి కాలంలో యువత కూడా కీళ్ల నొప్పులతో సతమతం అవుతున్నారు. దీనికి అతిపెద్ద కారణం కాల్షియం లోపం. అందుకు కారణం ప్రోటీన్ కు ఇచ్చిన ప్రాముఖ్యత కాల్షియంకు ఇవ్వకపోవడమే. నేటి జీవనశైలి కారణంగా ఉదయం ఎండలో నడిచేవారే కరువయ్యారు. దీంతో శరీరంలో విటమిన్ డి లోపం తలెత్తుతుంది. దీని కారణంగా చిన్న వయస్సులోనే ఎముకలు పెళుసుగా మారుతాయి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండేవారికి ఈ కింది కూరగాయల ద్వారా పుష్కలంగా కాల్షియం అందుతుంది. నువ్వులలో ఆరు రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. కాబట్టి శీతాకాలంలో వీటిని సూపర్ ఫుడ్ గా పరిగణిస్తారు. 100 గ్రాముల నువ్వులలో దాదాపు 975 గ్రాముల కాల్షియం లభిస్తుంది. నువ్వుల లడ్డులు, చట్నీలు, సలాడ్లలో కలిపి తినవచ్చు. శీతాకాలంలో క్రమం తప్పకుండా వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలపడతాయి. నువ్వులు చిన్నగా కనిపించినప్పటికీ వాటిని కాల్షియం సూపర్ ఫుడ్ గా పరిగణిస్తారు. శీతాకాలంలో లభించే ఆకుకూరల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాలకూర, మెంతులు, పాలకూరలో కాల్షియం, విటమిన్ కె అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి. కిడ్నీ బీన్స్, చిక్‌పీస్‌లో కూడా కాల్షియం అధికంగా ఉంటుందని చాలా మందికి తెలియదు. ఒక కప్పు ఉడికించిన శనగల్లో 80 నుండి 100 గ్రాముల కాల్షియం ఉంటుంది. ఇది ప్రోటీన్, ఫైబర్, ఐరన్‌ను కూడా అందిస్తుంది. చల్లని చిక్‌పీస్, కిడ్నీ బీన్స్‌తో తయారు చేసిన వంటకాలు ఎముకలకు బలం చేకూరుస్తాయి. ఎండిన అంజీర్ పండ్లలో కాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా ఎముకలు బలంగా ఉంటాయి. రోజుకు 4 నుండి 5 ఎండిన అంజీర్ పండ్లను తినడం వల్ల శరీర కాల్షియం అవసరాన్ని సులభంగా తీరుస్తుంది. అంజీర్ పండ్లు మలబద్ధకం సమస్యను కూడా తగ్గిస్తాయి. రక్తాన్ని పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. జున్ను, పాలు లేకుండా కూడా శరీరం కాల్షియం పొందగలదు. అందుకు మీ ఆహారంలో సోయాబీన్స్, టోఫు, సోయా మిల్క్ చేర్చుకుంటే సరిపోతుంది. సోయాబీన్స్‌లో కూడా కాల్షియం పుష్కలంగా ఉంటుంది. 100 గ్రాముల టోఫులో దాదాపు 350 గ్రాముల కాల్షియం ఉంటుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు, లాక్టోస్ అసహనం ఉన్నవారికి ఇది చాలా మంచిది. జీడిపప్పు, వాల్‌నట్‌లతో పాటు డ్రై ఫ్రూట్స్‌లో బాదం ఒకటి. కానీ బాదం శరీరంలో కాల్షియం పనితీరును నెరవేరుస్తుందని చాలా మందికి తెలియదు. బాదం మెదడుతో పాటు ఎముకలకు

కూడా మంచిది. 100 గ్రాముల బాదంలో 260 మి.గ్రా కాల్షియం ఉంటుంది. చల్లని వాతావరణంలో రోజూ 5 నుంచి 7 బాదం పలుకులు నానబెట్టి తినడం వల్ల చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. రాగుల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. 100 గ్రాముల రాగులు మూడు గ్లాసుల పాలలో ఉన్నంత శక్తిని కలిగి ఉంటాయి. ఎందుకంటే కేవలం 100 గ్రాముల రాగులు శరీరానికి 350 గ్రాముల కాల్షియం అందుతుంది. పిల్లలు నుంచి మహిళలు, సీనియర్ సిటిజన్లకు అందరికీ రాగులు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

# జీవితంలో ఎదగాలనుకుంటున్నారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** చేస్తున్న పనిలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అది అందుకు తగిన విషయాలపై దృష్టి సారిస్తేనే సాధ్యమవుతుంది. అయితే, చాలా మంది చాలా కాలంపాటు శ్రమించినప్పటికీ ఆశించినంత ఎదుగుదల ఉండదు. కొందరు మాత్రం తమ జీవితంలో ఉన్నతస్థాలను తక్కువ సమయంలోనే చేరుకుంటారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవడానికే ప్రయత్నిస్తుంటారు. ఉద్యోగం, వృత్తి, వ్యాపారం చేసేది ఏదైనా అందులో ఎదగాలని తమ ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంటారు. అయితే, చాలా మంది చాలా కాలంపాటు శ్రమించినప్పటికీ ఆశించినంత ఎదుగుదల ఉండదు. కొందరు మాత్రం తమ జీవితంలో ఉన్నతస్థాలను తక్కువ సమయంలోనే చేరుకుంటారు. రు చేసే పనిని మొదట ప్రేమించడం అలవర్చుకోండి. అందులో ప్రత్యేకతను చూపండి. తోపాటు చాలా మంది ఉన్నప్పటికీ ప్రత్యేకతను చాటుకోండి. ఇది మిమ్మల్ని అందరిలో ముఖ్యమైన వ్యక్తిగా నిలబెడుతుంది.

విజయగాథల నుంచి నేర్చుకోవడం కంటే రంగంలో వైఫల్య కథలను కనుగొని చదవండి. ఎందుకంటే, వైఫల్య కథల నుంచి నిజమైన పాఠాలు నేర్చుకుంటారు. ఎందుకు విఫలమయ్యామో తెలుసుకుంటే.. రు ఆ పొరపాట్లు చేయకుండా విజయ తీరాలకు చేరుతారు. లక్ష్యం చిన్నదైనా, పెద్దదైనా సరైన కార్యాచరణ ప్రణాళికతో పనిచేయడం వల్ల రు లక్ష్యాన్ని మరింత సులభంగా సాధించవచ్చు. రు సాధించాలని కలలు కంటున్న దానిపైనే పూర్తి దృష్టి సారిస్తే రు విజయం సాధిస్తారు. కలల్లో తేలుతూ ఉండటం కంటే నిజమైన జీవితంలో ఉన్న సమస్యలను మనం గ్రహించి వాటిపై తగిన స్పందించాలి. రు చదివిన పుస్తకాల నుంచి, వ్యక్తిగత, వృత్తి జీవితంలో పొందిన అనుభవాల నుంచి కొత్త విషయాలను నేర్చుకోవాలి. సమస్యలు ప్రతిచోటా ఉంటాయి కాబట్టి.. ఒత్తిడికి గురికాకుండా అక్కడివారిని అర్థం చేసుకోవడం, వారితో సంభాషించడం ద్వారా పురోగతిని సాధించవచ్చు. ప్రణాళికలకు సంబంధించిన విషయాలను కొన్నింటిని రహస్యంగా ఉంచాలి. తద్వారా ఇతరుల నుంచి రు గౌరవం పొందుతారు. రు చేస్తున్న ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలి. సాధన చేయాలి. అనేక ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు తెలుసుకుంటూ ఇతరుల కంటే ఎక్కువ నేర్చుకుంటూ ఉండాలి. వ్యక్తిగత క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. ఇది మొత్తం అభివృద్ధిని నిర్ణయిస్తుంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ నైతిక నియమాలను వదిలిపెట్టొద్దు. కు తెలిసిన వాటిని ఇతరులకు నేర్పించడం ద్వారా రు కూడా కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. రు చేపట్టిన ఏ పనినైనా 100శాతం కృషి చేస్తే పురోగతి సాధించడం సులభమవుతుంది. అదే సమయంలో తప్పు దిశలో వెళుతున్నామని తెలిస్తే వెనుకాడకుండా వెంటనే తిరిగి సరైన మార్గంలో వెళ్లడం ప్రారంభించాలి. ఇందుకు వెనకాడకూడదు.

రంగంలోని గొప్పవారిని కలవడం, వారితో సమయం గడపడం ద్వారా వారి నుంచి రు స్ఫూర్తి పొందుతారు. ప్రతి ఉదయం డబ్బు, సమయాన్ని వృథా చేయకుండా ఉండేందుకు ప్రణాళికలు వేసుకోవాలి. శారీరక, మానసిక ఆరోగ్యం అనేది మన ఎదుగుదలలో కీలకం కాబట్టి వాటిని జాగ్రత్తగా చూసుకోవాలి. మనస్సుకు, శరీరానికి కాసేపు విశ్రాంతినిచ్చే అవకాశాన్ని పరిశీలించాలి. వీటన్నిటినీ క్రమం తప్పకుండా చేయడం వల్ల రు చేస్తున్న ఉద్యోగం లేదా వృత్తి, వ్యాపారం ఇలా ఏ రంగంలోనైనా పురోగతి సాధిస్తారనడంలో సందేహం లేదు.

## భారతీయులు ఆహారాన్ని వృథా చేస్తున్నారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచవ్యాప్తంగా ఆహార కొరత ఉన్నా, టన్నుల కొద్దీ ఆహారం వృథా అవుతోంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం.. ప్రపంచ సగటున ఒక వ్యక్తి ఏటా 79 కిలోల ఆహారాన్ని వృథా చేస్తున్నాడు. ఈ వ్యర్థాలు పర్యావరణానికి తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయి. రీసైక్లింగ్, అవగాహనతో వృథాను అరికట్టడం, స్థిరమైన భవిష్యత్తుకు కీలకం. ప్రపంచవ్యాప్తంగా ఆహార కొరత ఒకవైపు వేధిస్తుంటే, మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం చెత్తబుట్టల పాలవుతోంది. తాజాగా ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం విడుదల చేసిన ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ నివేదికలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఒక వ్యక్తి సగటున ఏడాదికి 79 కిలోల ఆహారాన్ని వృథా చేస్తుండగా భారతీయులు కూడా ఈ విషయంలో తక్కువే కాదని నివేదిక స్పష్టం చేసింది. భారతదేశంలో సగటున ఒక వ్యక్తి ఏడాదికి 55 కిలోల ఆహార వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నాడు. ఇందులో మనం వండుకున్నాక మిగిలిపోయిన ఆహారం, కూరగాయల తొక్కలు, పాడైపోయిన పండ్లు వంటివి ఉన్నాయి. మన దేశ జనాభా దృష్ట్యా చూస్తే, ఇది పర్యావరణంపై ఎంతటి భారాన్ని మోపుతుందో అర్థం చేసుకోవచ్చు. అత్యధిక వ్యర్థాలు: మాల్దీవులు అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ ఒక్కో వ్యక్తి ఏడాదికి ఏకంగా 207 కిలోల ఆహారాన్ని వృథా చేస్తున్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో ఈజిప్ట్ (163 కిలోలు), ఇరాక్ (143 కిలోలు), పాకిస్తాన్ (130 కిలోలు) ఉన్నాయి. అత్యల్ప వ్యర్థాలు: ఈ జాబితాలో రష్యా ఆదర్శంగా నిలుస్తోంది. రష్యాలో ఒక వ్యక్తి ఏడాదికి కేవలం 33 కిలోల వ్యర్థాలను

మాత్రమే ఉత్పత్తి చేస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. కేవలం ఆహారమే కాదు ఇతర వ్యర్థాలను కూడా కలిపితే పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. భారత్‌లో ఒక వ్యక్తి రోజుకు సగటున 0.35 నుండి 0.6 కిలోల చెత్తను ఉత్పత్తి చేస్తున్నాడు. అంటే ఏడాదికి ఒక వ్యక్తి ద్వారా 125 కిలోల నుండి 200 కిలోల వరకు మొత్తం వ్యర్థాలు తయారవుతున్నాయి. దీనికి అదనంగా మారుతున్న టెక్నాలజీ వల్ల పాత సెల్ ఫోన్లు, వైర్లు వంటి ఈ-వ్యర్థాలు కూడా పెరిగిపోతున్నాయి. ఒక భారతీయుడు ఏడాదికి సగటున 2 కిలోల ఈ-వ్యర్థాలను సృష్టిస్తున్నాడు.

## డయాబెటిస్ రోగులు బంగాళాదుంప వంటకాలు తినొచ్చా?



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగాళా దుంపలను దాదాపు ప్రతి ఇంట్లోనూ నిల్వ ఉంటాయి. బంగాళాదుంపలతో కిచిడితో సహా అనేక రుచికరమైన వంటకాలు తయారు చేస్తారు. అయితే చాలా మంది బంగాళాదుంపలు తింటే బరువు పెరుగుతారని అనుకుంటారు. అందుకే వీటిని తినడానికి దూరంగా ఉంటారు. బంగాళా దుంపలను దాదాపు ప్రతి ఇంట్లోనూ నిల్వ ఉంటాయి. బంగాళాదుంపలతో కిచిడితో సహా అనేక రుచికరమైన వంటకాలు తయారు చేస్తారు. అయితే చాలా మంది బంగాళాదుంపలు తింటే బరువు పెరుగుతారని అనుకుంటారు. అందుకే వీటిని తినడానికి దూరంగా ఉంటారు. ఇక పిల్లల నుంచి వృద్ధుల వరకు దాదాపు అన్ని వయసుల వారు బంగాళాదుంపలను తినడానికి ఇష్టపడతారు. బంగాళాదుంపలతో చాలా వంటకాలు తయారు చేస్తారు. ఇవి తినేందుకు చాలా రుచికరంగా కూడా ఉంటాయి. అయితే బంగాళాదుంపలు తినడం వల్ల రక్తంలో చక్కెర పెరుగుతుందని మనం తరచుగా వింటుంటాం. దీని కారణంగా చాలా మంది బంగాళాదుంపలు తినకుండా ఉంటారు. బంగాళాదుంపలలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయని, ఇవి శరీరంలో గ్లూకోజ్‌గా మారుతాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే బంగాళాదుంపలను అధిక గ్లైసెమిక్ సూచిక కలిగిన ఆహారంగా పరిగణిస్తారు. బంగాళాదుంపలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే అవి డయాబెటిక్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల డయాబెటిస్ రోగులు వీటిని మితంగా తీసుకోవాలి.

## నల్లబెల్లం, తెల్లబెల్లం ఆరోగ్యానికి ఏది బెస్ట్?



**హైదరాబాద్ పెన్ పవర్:** బెల్లం అనగానే మనందరికీ గుర్తొచ్చేది తీపి. పంచదార కంటే బెల్లం ఆరోగ్యం అని అందరికీ తెలుసు. కానీ మార్కెట్లో దొరికే రకరకాల బెల్లాల్లో ఏది అసలైనదో, ఏది ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుందో చాలామందికి తెలియదు. ఏదైనా ఒకటే కదా అని అనుకుంటాం.

మన వంటకాల్లో, ముఖ్యంగా పండుగ ప్రసాదాల్లో బెల్లానికి ప్రత్యేక స్థానం ఉంది. పూర్వం నుంచి మన పెద్దలు పంచదార కంటే బెల్లాన్నే ఎక్కువగా వాడేవారు. అయితే, నేటి కాలంలో మార్కెట్లో రంగురంగుల బెల్లాలు కనిపిస్తున్నాయి. అన్ని రకాల బెల్లాల్లో తాటి బెల్లం మంచిదని చెబుతారు. ఇది తాటి చెట్టు నుంచి తీసిన నీరా ద్వారా తయారవుతుంది. ఇందులో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడేవారికి ఇది ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా బాడీ డిటాక్స్ అవుతుంది. మనం నిత్యం వాడేది చెరకు బెల్లం. ఇది శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇందులో మనం గమనించాల్సింది రంగు. మార్కెట్లో తెల్లగా లేదా పసుపు రంగులో మెరిసిపోయే బెల్లం కనిపిస్తే అది కెమికల్స్ కలిసిన బెల్లం అని గుర్తుంచుకోవాలి. సహజమైన పద్ధతిలో తయారైన బెల్లం ముదురు గోధుమ రంగులో లేదా నలుపు రంగులో ఉంటుంది. రంగు తక్కువగా ఉన్న బెల్లమే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కొబ్బరి పువ్వుల నుంచి తీసిన రసంతో ఈ బెల్లం తయారు చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలో కొన్ని చోట్ల కనిపిస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. ఆరోగ్య పరంగా చూస్తే తాటి బెల్లం మొదటి స్థానంలో ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. ఇక సాధారణ చెరకు బెల్లం కొనేటప్పుడు అది ముదురు రంగులో, గట్టిగా ఉండేలా చూసుకోవాలి. తెల్లటి బెల్లం తయారీలో సోడియం కార్బోనేట్ వంటి రసాయనాలు వాడతారు. ఇవి ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, మీరు ఇకపై బెల్లం కొనేటప్పుడు కేవలం రుచిని మాత్రమే కాకుండా, అది ఏ రకమో మరియు దాని రంగును బట్టి సరైనది ఎంచుకోండి. తీపి తింటూనే ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగితే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కరివేపాకు నీటిని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది., మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి జుట్టు, చర్మ సౌందర్యాన్ని పెంచుకోవాలనుకునే వారికి కరివేపాకు నీరు ఒక దివ్యౌషధం. మన వంటగదిలో పోపు పెట్టాలన్నా, వంటకానికి మంచి సువాసన రావాలన్నా కరివేపాకు ఉండాల్సిందే. అయితే కరివేపాకు కేవలం రుచి కోసం మాత్రమే కాదు.. దానిలో దాగి ఉన్న పోషకాలు ఆరోగ్యానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. ముఖ్యంగా ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు మరిగించిన నీటిని తాగడం వల్ల అనేక వ్యాధులను దూరం పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కరివేపాకు నీరు శరీరంలోని జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, కడుపులో మంట వంటి సమస్యలను సమర్థవంతంగా తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుచుకోవాలనుకునే వారికి ఇది ఒక సహజ సిద్ధమైన పరిష్కారం. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కరివేపాకు నీరు ఒక వరం లాంటిది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను సాధారణ స్థితిలో ఉంచడానికి సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే కార్బజోల్ ఆల్కలాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. శరీరంలోని మెటబాలిజంను పెంచడంలో కరివేపాకు కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడమే కాకుండా శరీర బరువును ఆరోగ్యకరంగా తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ మార్నింగ్ డ్రింక్‌గా దీనిని ఎంచుకోవచ్చు. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, ఇ తో పాటు ఇనుము, కాల్షియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. తలలో రక్త ప్రసరణను మెరుగుపరిచి జుట్టు రాలడం, చుండ్రు వంటి సమస్యలను తగ్గిస్తుంది. జుట్టు మందంగా, బలంగా పెరిగేలా చేస్తుంది. ముఖంపై నల్లటి మచ్చలు, పిగ్మెంటేషన్, పొడి చర్మం సమస్యలకు కరివేపాకు నీరు చక్కటి పరిష్కారం. ఇది చర్మ రంగును మెరుగుపరిచి మెరిసేలా చేస్తుంది.

# ముస్తాఫిజుర్ ఎఫెక్ట్: ఇండియాలో వరల్డ్ కప్ ఆడం.. ఐసీసీకి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు లేఖ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు ఆడేందుకు సిద్ధంగా లేనట్టు సమాచారం. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) ఈ నిర్ణయం తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. 2026 టీ20 వరల్డ్ కప్ ఆడేందుకు ఇండియాకు వెళ్లడం ఇష్టం లేదని ఐసీసీకి బంగ్లాదేశ్ ఈమెయిల్ ద్వారా తెలిపింది. బంగ్లా క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్ ను ఐపీఎల్ 2026 నుంచి తొలగించిన తర్వాత బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తక్షణమే ఈ నిర్ణయం తీసుకుంది. ఐసీసీ బంగ్లాదేశ్ కు మినహాయింపు ఇస్తే ఆ దేశం పాకిస్థాన్ లాగే తమ మ్యాచ్ లన్నీ శ్రీలంకలోనే ఆడనుంది. వరల్డ్ కప్ కు నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో త్వరలోనే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ లను మార్చాలన్న నిర్ణయాన్ని బీసీసీఐ తిరస్కరించింది. దీనిని లాజిస్టికల్ పీడకలగా చెప్పుకొచ్చింది. ఐసీసీకి పంపిన మెయిల్ లో మూడు విషయాలను గురించి ప్రస్తావించారు. మొదటిది ముస్తాఫిజుర్ ను ఐపీఎల్ 2026 నుంచి ఎందుకు తొలగించారు. రెండోది ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ కు భద్రతా విషయంలో ఆందోళనలు ఉన్నాయని.. ఆటగాళ్లు మాత్రమే కాకుండా వారితో పాటు మీడియా, అభిమానులు, స్పాన్సర్లు కూడా ప్రపంచ కప్‌ను చూడటానికి ఇండియాకు వస్తారని దీజదీ అధికారి ఒకరు అన్నట్టు సమాచారం.

**అసలేం జరిగిందంటే..?**

ఐపీఎల్ 2026 నుంచి బంగ్లాదేశ్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్ ను కోల్‌కతా నైట్‌రైడర్స్ తప్పించిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. వేలంలో ముస్తాఫిజుర్‌ను రూ. 9.20 కోట్లకు నైట్‌రైడర్స్ దక్కించుకుంది. అయితే ప్రస్తుతం బంగ్లాలో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో అతన్ని ఐపీఎల్ నుంచి తప్పించాలనే డిమాండ్లు పెరిగాయి. ముస్తాఫిజుర్‌ను జట్టు నుంచి తప్పించాలని బీసీసీఐ.. నైట్‌రైడర్స్‌ను కోరింది. దాని ప్రకారమే అతన్ని రిలీజ్ చేశారు. ఇదిలా ఉంటే ముస్తాఫిజుర్ ను తప్పించడం పట్ల బంగ్లాదేశ్ ప్రభుత్వం అసహనంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ముస్తాఫిజుర్ ను కేకేఆర్ రిలీజ్ చేసిన వెంటనే.. భారత్ వేదికగా జరగబోయే టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రీడా మంత్రిత్వ శాఖ ఇప్పుడు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బిసిబి)ను ఆదేశించినట్టు సమాచారం. జై షా నేతృత్వంలోని ఐసీసీతో ఈ విషయాన్ని చర్చించి ఇండియాలో జరగనున్న బంగ్లాదేశ్ ప్రపంచ కప్ మ్యాచ్ లకు వేదిక మార్పు కోరాలని బీసీబీని కోరినట్లు క్రీడా మంత్రిత్వ శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తెలిపారు. "క్రీడా మంత్రిత్వ శాఖకు బాధ్యత వహించే సలహాదారుగా నేను క్రికెట్ కంట్రోల్ బోర్డును మొత్తం విషయాన్ని లిఖితపూర్వకంగా అందించి ఐసీసీకి వివరించాలని ఆదేశించాను". అని నజ్రుల్ ఫేస్‌బుక్‌లో బెంగాలీలో రాశారు.టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం ఇండియాలో బంగ్లాదేశ్ మొత్తం నాలుగు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. మూడు కోల్‌కతాలో ఒకటి ముంబైలో జరగనుంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్, ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్ తో కోల్‌కతాలో మ్యాచ్ లు ఆడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్ తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్ లను శ్రీలంకలో ఆ దేశ క్రీడా మంత్రిత్వ శాఖతో పాటు బంగ్లా క్రికెట్ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ వివాదంపై అటు ఐసీసీ.. ఇటు బీసీసీఐ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# అంత తొందర ఎందుకు బాస్.. 2027 యాషెస్‌కు ఆస్ట్రేలియా స్క్వాడ్ ప్రకటించిన పాంటింగ్!





**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్టు మధ్య చివరిదైన ఐదో టెస్ట్ జరుగుతోంది. ఇప్పటికే యాషెస్ సిరీస్ ను గెలుచుకున్న ఆస్ట్రేలియాప్రస్తుతం 3-1 ఆధిక్యంలో నిలిచింది. 2025-26 యాషెస్ ముగియక ముందే ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ 2027 యాషెస్ కు ఆస్ట్రేలియా స్క్వాడ్ ను ప్రకటించి ఆశ్చర్యపరిచాడు. 2027లో యాషెస్ కోసం ఆస్ట్రేలియా ఇంగ్లాండ్ లో పర్యటించనుంది. ఈ టూర్ కు పాంటింగ్ ఆదివారం (జనవరి 4) తనకు నచ్చిన 17 మంది ప్రాబబుల్స్ తో జట్టును ప్రకటించాడు. పాంటింగ్ ఆస్ట్రేలియా జట్టుకు కమ్మిన్స్ ను కెప్టెన్ గా ప్రకటించాడు. ప్రస్తుతం కమ్మిన్స్ ఆస్ట్రేలియా టెస్ట్, వన్డే జట్టుకు కెప్టెన్సీ చేస్తున్నాడు. 2027కూడా కమ్మిన్స్ ఉండాలని పాంటింగ్ కోరుకుంటున్నాడు. సూపర్ ఫామ్ లో ఉన్న అలెక్స్ కారీని వికెట్ కీపర్ గా కొనసాగించాడు. జోష్ ఇంగ్లిస్ ను బ్యాకప్ వికెట్ కీపర్ బ్యాటర్ గా తన జట్టులో ఉంచాడు. ఫామ్ లో లేకపోయినా మార్నస్ లాబుస్చాగ్నేను తన స్క్వాడ్ లో ఉంచాడు. యంగ్ బ్యాటర్ కాంప్‌బెల్ కెల్లావే, ఫాస్ట్ బౌలర్ ఆలివర్ పీక్ 2027 యాషెస్ లో ఉంటారని అంచనా వేశాడు. దిగ్గజ ఆటగాళ్లు స్టీవ్ స్మిత్ తో పాటు స్పిన్నర్ నాథన్ లియాన్ లను ఎంపిక చేశాడు. జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, జే రిచర్డ్‌సన్ పేసర్లగా పాంటింగ్ జట్టులో స్థానం సంపాదించుకున్నారు. స్పిన్నర్ టాడ్ మర్ఫీని జట్టులో ఉంచాడు.. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్లుగా బ్యూ వెబ్‌స్టర్, కామెరాన్ గ్రీన్ లను ఎంపిక చేశాడు. ఇంగ్లాండ్ లో జరగబోయే యాషెస్ కు మరో రెండేళ్లు సమయం ఉన్నప్పటికీ ఇప్పుడే ఆస్ట్రేలియా స్క్వాడ్ ను అంచానా వేయడంతో నెటిజన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ విషయానికి వస్తే మొదటి నాలుగు మ్యాచ్ లు ముగిసేసరికి ఆస్ట్రేలియా సిరీస్ లో 3-1 ఆధిక్యంలో నిలిచింది. ఆదివారం (జనవరి 4) ఐదో టెస్ట్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేస్తున్న ఆస్ట్రేలియా తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది.

**2027 యాషెస్ కోసం రికీ పాంటింగ్ ఆస్ట్రేలియా జట్టు:**

పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), అలెక్స్ కారీ (వికెట్ కీపర్), స్కాట్ బోలాండ్, ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, కాంప్‌బెల్ కెల్లావే, మిచెల్ స్టార్క్, జే రిచర్డ్‌సన్, మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ హాజిల్‌వుడ్, టాడ్ మర్ఫీ, స్టీవ్ స్మిత్, నాథన్ లియాన్, బ్యూ వెబ్‌స్టర్, ఆలివర్ పీక్

# ఒక ఆటగాడు జట్టులోకి రావాలంటే ఇంకేం చేయాలి?.. షమీకి అన్యాయం చేశారు.. సెలక్షన్ కమిటీపై కోచ్‌ల తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం తీవ్ర వివాదానికి దారితీసింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ తీరుపై షమీ వ్యక్తిగత కోచ్, బెంగాల్ కోచ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇటీవల జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతంగా రాణించినప్పటికీ, షమీని పక్కనపెట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్ కోసం నిన్న ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో షమీ పేరు లేకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడిన షమీ, కేవలం 5 మ్యాచ్‌లలోనే 11 వికెట్లు పడగొట్టాడు. అయినా సెలక్టర్లు అతడిని పరిగణనలోకి తీసుకోలేదు.ఈ నిర్ణయంపై షమీ వ్యక్తిగత కోచ్ మండిపడ్డాడు. "ఒక ఆటగాడు జట్టులోకి రావాలంటే ఇంకేం చేయాలి? ఇంకా ఎన్ని వికెట్లు తీయాలి?" అని ఆయన ప్రశ్నించాడు. "దీన్నిబట్టి చూస్తే, వారికి షమీ వన్డే జట్టులో అవసరం లేదనిపిస్తోంది. కానీ, అతనిలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉంది" అని ఇండియా టుడేతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశాడు.బెంగాల్ కోచ్ లక్ష్మీ రతన్ శుక్లా కూడా సెలక్షన్ కమిటీ తీరును తప్పుబట్టాడు. "సెలక్టర్లు షమీకి తీవ్ర అన్యాయం చేశారు. ఇటీవల కాలంలో ఏ అంతర్జాతీయ ఆటగాడు కూడా ఇంత అంకితభావంతో దేశవాళీ క్రికెట్ ఆడలేదు. ఇంత కష్టపడినా షమీ విషయంలో సెలక్టర్లు వ్యవహరించిన తీరు సిగ్గుచేటు" అని రెవ్‌స్పోర్ట్జ్‌తో మాట్లాడుతూ అన్నాడు. ఈ సిరీస్‌కు జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతినిచ్చారు. దీంతో పేస్ దళంలో మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డిలకు చోటు కల్పించారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

# బన్నీ..మహేష్ కెరీర్ గ్యాప్ ఎలా ఉందంటే?







సూపర్ స్టార్ మహేష్ కెరీర్ లో రిలీజ్ ల పరంగా పెద్దగా గ్యాప్ కనిపించదు. ఏడాదికి రెండు సినిమాలు టార్గెట్ గా పెట్టుకున్నా? ఒక సినిమా మాత్రం కచ్చితంగా రిలీజ్ అయ్యేలా చూసుకున్నారు. 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకూ మహేష్ లైనప్ చూస్తే? విషయం క్లియర్ గా తెలుస్తోంది. 1999లో 'రాజకు మారుడు' రిలీజ్ అనంతరం 2007 వరకూ ఏడాదికో సినిమా చొప్పున రిలీజ్ చేసారు. అదే సమయంలో 'అతిది' రూపంలో భారీ డిజాస్టర్ పడింది. దీంతో మూడేళ్లు గ్యాప్ తీసుకుని 'ఖలేజా' సినిమా చేసాడు. కానీ ఈ సినిమా కూడా డిజాస్టరే అయింది. మహేష్ కెరీర్ లో బ్యాక్ టూ బ్యాక్ ఫ్లాప్ చిత్రాలు ఆ రెండు. ఆ తర్వాత ఏడాది 'దూకుడు'తో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. మహేష్ కెరీర్ లోనే భారీ వసూళ్ల చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత మళ్లీ 2020 వరకూ ఎలాంటి గ్యాప్ లేకుండా సినిమాలు చేసుకుంటూ వచ్చాడు. 'సరిలేరు నీకెవ్వరుతో' మరో బ్లాక్ బస్టర్ పడింది. దీంతో తదుపరి సినిమా అంతకు మించి ఉండాలని రెండేళ్లు గ్యాప్ తీసుకుని 'సర్కారు వారి పాట'తో 2022లో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈసినిమా అంచనాలు అందుకోలేదు. దీంతో మళ్లీ రెండేళ్లు గ్యాప్ తీసుకుని త్రివిక్రమ్ తో 'గుంటూరు కారం' చేసాడు.

ఈ సినిమా మంచి విజయం సాధించింది. ప్రస్తుతం దర్శక శిఖరం రాజమౌళితో గ్లోబల్ స్థాయిలో 'వారణాసి' సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఏకంగా పాన్ వరల్డ్ టార్గెట్ గా రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఈ సినిమా రిలీజ్ కోసం రెండేళ్లు గ్యాప్ తీసుకుంటున్నాడు. 2027లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్న సంగతి తెలిసిందే. అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్ లో కూడా పెద్దగా గ్యాప్స్ లేవు. నటుడిగా ప్రయాణం మొదలైన తర్వాత ఏడాదికో సినిమా చొప్పున రిలీజ్ చేసుకుంటూ వచ్చాడు. 2003 'గంగోత్రి' నుంచి 'నా పేరు సూర్య '(2018) వరకూ ఏడాదికో సినిమా థియేటర్లో కనిపించింది. అటుపై రెండేళ్లు గ్యాప్ తీసుకుని 'అల వైకుంఠపురములో' సినిమా చేసాడు.ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో తదుపరి రిలీజ్ కు నో గ్యాప్ అనేసాడు. ఈసారి 'పుష్ప' ఫ్రాంచైజీతో పాన్ ఇండియానే షేక్ చేసాడు. బాలీవుడ్ ని సైతం ఒణింకిం చిన స్టార్ గా నిలిచాడు. 2021 లో 'పుష్ప ది రైజ్' రిలీజ్ అవ్వగా..అటుపై మూడేళ్లు గ్యాప్ తీసుకుని 'ది రూల్' ని రిలీజ్ చేసారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ ఇంటర్నేషనల్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమతో గ్లోబల్ మార్కెట్ నే టార్గెట్ చేసాడు. ఈ సినిమా రెండేళ్ల గ్యాప్ అనంతరం 2027లో రిలీజ్ అవుతుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com